www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -170 శనివారం 20 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



వారికి మద్దతు, భద్రతనిస్తాం

భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టిస్తాం

: పీఏఎఫ్ఐ 12వ వార్షిక సదస్సులో

సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ **సెప్టెంబర్19 ప్రజావినికిడి,** తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నాం. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తాం. ఇక్కడ పెట్టే పెట్టుబడులకూ భద్రత ఉంటుంది. పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడిక్కడ పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా (పీఏఎఫ్ఐ) 12వ వార్షిక సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. .మిగతాది 2లో...

# ఆల్మట్టి ఎత్తు పెంపుతో మరణశాసనమే

రైతు వ్యతిరేక కాంగ్రెస్‌పై మహౌద్యమ నిర్మాణం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




## ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే ఫోన్ చేయండి

24 గంటల్లో చర్యలు

ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారుల సస్పెన్షన్

పాత బాకీ కింద జమ చేసే బ్యాంకులపై చర్యలు

: రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం

మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క

హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి .మిగతాది 2లో...



# వర్షాలతో అప్రమత్తం

వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,** నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది.


# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ

వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి

అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం : మంత్రి అశ్విని వైష్ణవ్

గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య




న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’లో స్పందించారు.గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. మిగతాది 2లో...

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

: కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

కేటీఆర్ లోకేశ్‌ను ఎందుకు కలిశారో చెప్పాలని నిలదీత

చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్న




## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

ఆరుగురికి మళ్లీ నోటీసులు

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ విచారణ ప్రారంభం

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు

ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా నోటీసుల జారీ

మరింత సమాచారం అందించాలని ఇరు పక్షాలను కోరిన స్పీకర్

ఎమ్మెల్యేల సమాధానాలకు ఇప్పటికే బీఆర్ఎస్ కౌంటర్ దాఖలు




## రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం

రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు

ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన



# రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

**అమరావతి సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజి తరువాయి)
ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉన్నా, తాము డ్రగ్స్‌ను కంట్రోల్ చేశామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది మా ఆలోచన అని చెప్పారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని, తెలంగాణ సర్వతోముఖాభివద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని అన్నారు. 2025 డిసెంబర్ 9న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామని తెలిపారు.
తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని, కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని అన్నారు. ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని, సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పారు. తెలంగాణలో అభివృద్ధికి తగినట్టు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం ఐదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని, దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామనీ, అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని, 2027 నాటికి హైదరాబాద్ లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని చెప్పారు. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని తెలిపారు. రాష్ట్ర అవసరాలకు తగినట్టు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం జరుగుతుందన్నారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీకి అనుసంధానత కల్పిస్తామని అన్నారు. తెలంగాణలో సేంద్రీయ పంటలు పండుతున్నాయని తెలిపారు.
యువతకు జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరమని, వారిలో ఆ నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. మహాత్మాగాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరి స్తున్నామనీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం పేర్కొన్నారు. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోందని, ఒలింపిక్స్ పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణ భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదని, మచిలీపట్నం ఓడరేవు అనుసంధానా నికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని వివరించారు. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణే చేస్తోందని, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో అమెరికాకే ఎక్కువగా నష్టమని సీఎం అన్నారు. ట్రంప్ ఒకరోజు మోడీ నా ఫ్రెండ్ అంటారని, మరో రోజు అడ్డగోలుగా సుంకాలు వేస్తారని విమర్శించారు. తెలంగాణలోనూ ఒక ట్రంప్ ఉండేవారని, ఆయనను తెలంగాణ ప్రజలు పక్కన పెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. రాత్రి వచ్చిన ఆలోచనను తెల్లారే అమలు చేయడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ భేటీ**
ఢిల్లీలో సీఎం ఎ.రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్ (సినిమా రంగం), మౌలిక వసతులు (మెట్రో%ా% పట్టణ రవాణా), మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై వారు చర్చించారు. తెలంగాణ విజన్ ఏ2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని సీఎం న్యూజెర్సీ గవర్నర్‌కు వివరించారు. అదే విధంగా ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. అదే విధంగా సీఎంతో అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చేతన్ కృష్ణస్వామి భేటీ అయ్యారు.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

(మొదటి పేజి తరువాయి)
దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఊ÷ఔ-ఐషశి సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటు-ంబం, సమాజం సంతోషంగా ఉంటు-ందని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు

# ఆల్మట్టి ఎత్తు పెంపుతో మరణశాసనమే

## రైతు వ్యతిరేక కాంగ్రెస్‌పై మహౌద్యమ నిర్మాణం : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ఆల్మట్టి ఎత్తు పెంపుతో తెలంగాణకు కర్నాటక కాంగ్రెస్ మరణశాసనం రాసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే కుట్ర చేస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దాని ఎత్తు పెరిగితే కృష్ణా జలాల్లో తెలంగాణ శాశ్వతంగా హక్కు కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో కేసుండగా కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయం తీసుకుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు? మహారాష్ట్ర సీఎం స్పందించినా రేవంత్‌కు చలనం రాదా? 5 ఫీట్ల ఎత్తు పెంచడానికే రూ.70 వేల కోట్ల నిధుల్ని ఖర్చు చేస్తుంటే, 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేయడంలో తప్పేం ఉంది? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్నాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుని మూడు రోజులైనా రేవంత్ రెడ్డికి చలనం లేదని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదనీ, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని సూచించారు. కర్నాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహౌద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యమవుతుంటే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోత ల పథకం కూడా పడావు పడుతుందని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే రూ.70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నామని కర్నాటక ప్రభుత్వం చెపుతుందని తెలిపారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1,700 కిలోమీటర్ల కాలువలు, 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్-2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందని తెలిపారు. ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు కృష్ణా జలాలను కర్నాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహౌద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

(మొదటి పేజి తరువాయి)
దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు.
దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

**సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త): )**తెలంగాణలో తీవ్ర రాజకీయ చర్చకు దారితీసిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ ప్రక్రియను ప్రారంభించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ దృష్టి సారించారు. ఈ విచారణలో భాగంగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా ఆయన తాజా నోటీసులు జారీ చేశారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలను సమర్పించాలని ఈ నోటీసుల్లో కోరారు. స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు. గతంలో స్పీకర్ పంపిన నోటీసులకు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ సమాధానాలను సమర్పించారు. అయితే, ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ గత సోమవారం అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి రిజాయిండర్లు (వివరణకు ప్రతి వివరణ) అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు చట్టం నుంచి తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారు దొంగలుగా మిగిలిపోయారని వారు వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో మూటలతో దొరికి తప్పించుకున్నారు, మేము తప్పించుకోలేమా అని వీరు అనుకుంటున్నారు. ఇక్కడ తప్పించుకున్నా న్యాయస్థానం ముందు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలే తీర్పు చెబుతారు" అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. స్పీకర్ తాజా నోటీసులతో ఈ వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

## : కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "లోకేశ్ తమ సోదరుడి వంటి వారని చెప్పే కేటీఆర్, చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించలేదు. పైగా నిరసన తెలిపిన వారిపై చర్యలు తీసుకున్నారు" అని ఆయన విమర్శించారు. తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగానే తాను కేటీఆర్, లోకేశ్ భేటీ విషయాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. "నన్ను, చంద్రబాబును ఒకటేనని ప్రచారం చేస్తున్నారు. అందుకే కేటీఆర్, లోకేశ్ ఎందుకు కలిశారో చెప్పాలని అడిగాను" అని ఆయన వివరించారు. తన వ్యాఖ్యలకు నారా లోకేశ్‌తో ఎలాంటి సంబంధం లేదని, లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.
-----

# ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే ఫోన్ చేయండి 24 గంటల్లో చర్యలు

**ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారుల సస్పెన్షన్**

**పాత బాకీ కింద జమ చేసే బ్యాంకులపై చర్యలు : రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే సంకల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఉపేక్షించబో మని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సమస్యలు, సందేహాల కోసం ప్రారంభించిన కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సమీక్షించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎమ్‌డీ వీపీ గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెస్ (సీజీజీ) ఎడిజీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఏయే అంశాలపై కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయంటూ మంత్రి ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచమడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.
దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మధిరాల మండలం పోలుమల్ల గ్రామంలో కొండ లింగయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సత్తెయ్యను, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శివమ్మ అనే లబ్దిదారు నుంచి రూ.30వేలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ డిమాండ్ చేశారంటూ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరు కాని ఆ నలుగురికి వారి ఖాతాలో నిధులు జమ చేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు.
అయితే కొన్ని బ్యాంకులు ఈ నిధులను లబ్దిదారుల ఖాతాలో జమచేసి పాత బకాయిల కింద జమ చేసుకుంటున్నాయని చెప్పారు.

# కొందుర్గు దర్గాలో ఉర్సు ఉత్సవాలు..

## ఉర్సు ఉత్సవాలకు హాజరై ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### పాల్గొన్న కొందుర్గు బీఆర్ఎస్ నాయకులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,కొందుర్గు దర్గాలో జరుగుతున్న పవిత్రమైన ఉర్సు ఉత్సవాలలో పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పిఎసిఎస్ వై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,మహాదేవ్ పూర్ మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి,రామచేంద్రయ్య, జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు,ఉమెంతలా మాజీ సర్పంచ్ నర్సిమ,పార్వతపూర్ వెంకటేష్,గంగనగూడ మాజీ సర్పంచ్ శేఖర్,మాజీ యంపిటిసి మనయ్య, నాయకులు లింగం గౌడ్,అలీమ్ భాయ్,నాగిళ్ళ వెంకట్ ఖాలం,రవీందర్ గౌడ్,చెన్నారెడ్డి,డప్పు శ్రీనివాస్,నర్సిములు గౌడ్, నర్సిములు,కృష్ణయ్య,మల్ రెడ్డి, హరీష్ రెడ్డి,రవి గౌడ్,యాదయ్య,వేణు యాదవ్,సందీప్,రాజు,శ్రీకాంత్ రెడ్డి, జావిద్,గణేష్, రవి, క్రిష్ణ, రామ్ రెడ్డి, శివకుమార్, చెంద్రయ్య, ప్రవీణ్,శ్రీశైలం, నగేష్ రాజు,పెర్మల్ రెడ్డి,డోరేటి రాజు, కిష్టయ్య, గుట్ట యాదగిరి,సత్తి,ఉప్పరి సత్తయ్య, ఆవుల శ్రీకాంత్ లతీఫ్, ముస్లీమ్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




**ప్రజావినికిడి,(పరిగి):**వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు ఆగ్రో రైతు సేవా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు,ఎరువులను పొందాలని రైతులకు సూచించారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ,వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైనే వుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నేడు ఫరూఖ్ నగర్ ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఫరూఖ్ నగర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని,వారు భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల విద్యాధికారి మనోహర్,ఎంపీడీఓ బన్సీ లాల్,మాజీ జడ్పీటీసీ వెంకట్ రాం రెడ్డి,నేతలు కృష్ణా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,రాజు,అన్వర్,ఖదీర్,ముబారక్ అలీ ఖాన్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వం తోనే విజయాలు సొంతం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పెంజర్ల లో మండల స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పోటీతత్వంతోనే ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంగూర్ నాయక్ ఆధ్వర్యంలో 69వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు క్రీడాకారులను ఉత్సాహపరిచి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,యువత విద్యతోపాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చునని గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్ లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని తద్వారా షాద్ నగర్ నియోజకవర్గానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమేనని,ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి,చంద్రపాల్ రెడ్డి,జంగ నరసింహ,ఎల్లారం శేఖర్ రెడ్డి,దేవేందర్ ముదిరాజ్,జగన్, ఎమ్మె సత్తయ్య,బొంతల రవీందర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,యువ నాయకుడు నవీన్ చారి,మాజీ ఉపసర్పంచ్లు కుమ్మరి రమేష్,పాముల రమేష్,ఏఎంసీ చైర్మన్ మంగమ్మ,కమ్మరి జనార్దన్ చారి,ఎర్రోళ్ల జగన్,చిలకమర్రి నరసింహ,చింత సాయి తేజశ్వర్,దేశాల రమేష్,దేశాల భీమయ్య,తీగా పూర్ ఆంజనేయులు,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,జగన్ గౌడ్,బోకుల రాజు, ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, చంద్రశేఖర్,స్వామి,పిడిలు మోనాలిసా, శ్రీలత, నవనీత,సెక్రటరీ గౌస్,దామోదర్ రెడ్డి, బుచ్చిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,కృష్ణ, శ్రీధర్,అన్ని యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతిఒక్కరు శ్రద్ధ వహించాలి

## సేవా పక్వాడ్ కొందుర్గు మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం

## కొందుర్గు బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**ప్రజావినికిడి,(కొందుర్గు):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని 15 రోజుల సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు కొందుర్గు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించి దేవాలయ పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్యకర్తలందరూ సేవా కార్యక్రమాలలో నిమగ్నం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి,సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి,బోయ అశోక్,ప్రధాన కార్యదర్శిలు చందు ముదిరాజ్,కార్తిక్ యాదవ్,నాయకులు గణేష్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఔదార్యం..

## రూ.2లక్షల నెలసరి వేతనాన్ని మహిళల ఉపాధి శిక్షణకు అందజేత..

### ఫెమినా మహిళ సేవామండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాకు చెక్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫెమినా మహిళ సేవామండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఒక నెల వేతనానికి సంబంధించి చెక్కు రూపకంగా మహిళల ఉపాధి శిక్షణ కోసం అందజేశారు. షాద్ నగర్ నియోజకవర్గం మహిళా మణులకు మరియు ఆడపిల్లలకు తమ జీవితంతో ఉపాధి పనులు నేర్చుకుని తద్వారా జీవితంలో ఆర్థికంగా రాణించడానికి సయ్యద్ సుల్తాన ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఉమెన్ ఓరియంటెడ్ ఇన్కమ్ జనరేట్ చేసుకునేందుకు కోర్సులకు ఉచితంగా నేర్చుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూన ఆలియా సుల్తానాకు రెండు లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగిందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సోమవారం రోజున ప్రారంభించబోతున్నారనీ మైనారిటీ మహిళలతో పాటు కుల మతాలకు కు అతీతంగా వయస్సు పరిమితి లేకుండా విద్యార్హత ప్రమాణాలు లేకుండా నేర్పించడానికి ముందుకొచ్చినటువంటి ఫెమినా మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా,సబియా సుల్తానాకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

**ఎమ్మెల్యే ది గొప్ప మనసు**


షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉపాధి శిక్షణ నిమిత్తం వారి వేతనం నుండి 2 లక్షల రూపాయలు వితరణ చేయడం ఎంతో గొప్ప విషయమని వారి గొప్ప మనసుకు మహిళలు కలకాలం గుర్తుంచుకుంటారని షాద్ నగర్ పేమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా తెలిపారు. 300 మందికి బ్యూటిషన్,టైలరింగ్,మగ్గం వర్క్,నేర్పించి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి రంగాల్లో నిలదొక్కుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆలియా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# షాద్ నగర్ లో పోలీసుల నాకాబంది

## ఏసిపి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

## సిఐ విజయకుమార్,రూరల్ సీఐ నర్సయ్య,డిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సహా భారీ సిబ్బంది హాజరు

## మూడు ఎక్సైజ్ కేసులు మూడు గుట్కా కేసులు 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు










**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో పోలీసులు శుక్రవారం సాయంత్రం నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు జరిపిన విస్తృత తనిఖీల్లో వాహనాల తనిఖీ నిషేధిత గుట్కా అమ్మకాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఆరు బయట మద్యం సేవించడం లాంటి ఘటనలపై స్పందించి కేసులు నమోదు చేశారు. షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక చటాన్ పల్లి,రైల్వే గేట్, అదేవిధంగా బస్టాండ్ వద్ద భారీ సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేయడంతో పాటు వారి వివరాలను సేకరించారు. అదేవిధంగా మూడు ఎక్సైజ్ కేసులు మూడు గుట్కా కేసులు మరియు 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నాలుగు ఆరుబయట మద్యం సేవించడం ఇలాంటి కేసులను ఈ సందర్భంగా నమోదు చేసినట్లు పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య, డిఐ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సహా ఎస్సైలు, ఏఎస్ఐలు,భారీ సిబ్బంది హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ కమిషనర్,శంషాబాద్ డిసిపి అధికారుల ఆదేశాలతో నాకు ఆ పంది నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రేణుకకు రూ.4 లక్షల ఆర్థిక సాయం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం వెల్జర్ల తాండకు చెందిన రేణుక అనే మహిళకు మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫార్సు మేరకు కంపెనీ నుండి సాయం అందజేశారు.వెల్చర్ల తాండకు చెందిన రేణుక అనే మహిళ భర్త మోహన్ నాయక్ ఇటీవల వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్యక్ పాల్పడ్డాడు. అయితే రేణుక కుటుంబం రోడ్డుపై పడింది.ఈ సందర్భంగా బాధితురాలు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆశ్రయించగా ఆయన హైదరాబాద్ సిలిండర్ కంపెనీ వర్గాలతో మాట్లాడారు. మానవత దుగ్గ పదంతో కంపెనీలో పనిచేసిన మోహన్ నాయక్ కు ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే సిఫార్సు చేయగా కంపెనీ వర్గాలు దీనికి అంగీకరించాయి. వెంటనే నాలుగు లక్షల రూపాయలు బాధితురాలు రేణుక కు అందజేశారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలు రేణుకకు నాలుగు లక్షల రూపాయల చెక్కును గ్రామస్తుల నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి తదితర స్థానిక నాయకులు ఉన్నారు.

# ఓపెన్ జిమ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**శుక్రవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని భవాని ఎంక్లేవ్ కాలనీలో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో ఓపెన్ జిమ్ వ్యాయామాలు చేయడం ద్వారా శరీరం,మనస్సు మరియు మానసిక స్థితిని ఉత్తేజపరుస్తాయి అని అన్నారు.త్వరలోనే ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, గాయత్రి,జాయింట్ సెక్రెటరీ స్పందన మరియు తదితరులు ఉన్నారు.

# వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** శుక్రవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామంలో నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి వైద్యం కోసం ప్రతిరోజు దాదాపు 1300 నుంచి 1500 మంది రావడం జరుగుతుంది అని అన్నారు.లోపల ఓ.పీ.దగ్గర పెద్దఎత్తున ప్రజలు లైన్లో నిల్చుండడం జరుగుతున్న నేపథ్యంలో అట్టి హాస్పిటల్ సరిపోవడం లేదని అన్నారు.దానిలో భాగంగా అట్టి హాస్పిటల్ లోపల ఉన్న ఫార్మసీ అదేవిధంగా రక్తపరీక్ష కేంద్రం హాస్పిటల్ పరిసరాల్లో వాటికోసం నూతన నిర్మాణం కోసం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.అతి త్వరలోనే ఇట్టి పనులు పూర్తి కావడం జరుగుతుంది అని అన్నారు.అట్టి పనులు పూర్తి అయితే ఫార్మసీ అలాగే రక్తపరీక్ష కేంద్రం అందులోకి తరలించడం జరుగుతుంది అని అన్నారు.దాంతో కొంతమేర ప్రజల తాకిడి తగ్గుతుంది అని అన్నారు.అలాగే గత కరోన సమయంలో ఇట్టి హాస్పిటల్ నందు అప్పట్లో రెండు షేడ్స్ కూడా నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్,ఎల్బీనగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్,ముద్దగోని సుమన్ గౌడ్,శ్రీనాద్,సూపరిడెంట్లు కృష్ణ,నాగేందర్,ఆర్.ఏం.ఓ.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కిండర్ క్లే ఫ్రీ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు..



**ప్రజావినికిడి,(కొత్తపేట):ప్రతినిధి,** కొత్తపేట డివిజన్ పరిధి,శ్రీ రామలింగేశ్వర కాలనీలో కిండర్ క్లే ఫ్రీ స్కూల్ లో బతుకమ్మ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజిత మోర,పాఠశాల సెంటర్ హెడ్ విశాల మాటూరి,స్కూల్ టీచర్స్ పేరెంట్స్ పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

# క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం

**-ఎంఈఓ మనోహర్**

**ఉత్కంఠ భరితంగా 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు కొనసాగాయి**

**ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గణ సత్కారం. ప్రశంస పత్రాలు,గోల్డ్ మెడల్స్ అందజేత**

**ఇండియన్ హైట్స్ చైర్మెన్ సేవలు స్ఫూర్తి దాయకం**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో విద్యార్థుల క్రీడా ప్రతిభ మరోసారి వెలుగుచూసింది. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని 20 పాఠశాలలకు చెందిన 550 మంది విద్యార్థులు పాల్గొన్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి పోటీలు రెండు రోజుల పాటు పట్టణ కేంద్రంలో ఇండియన్ హైట్స్ పాఠశాలలో (సెప్టెంబర్ 18, 19) ఉత్కంఠభరితంగా జరిగి ఘనంగా ముగిశాయి.వాలీబాల్, కబడ్డీ,ఖోఖో వంటి ఆటలలో 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పోటీ పడి తమ ప్రతిభను చాటారు.క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఈఓ మనోహర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇండియన్ హైట్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినితో కలిసి విజేతలైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు,గోల్డ్ మెడల్స్ అందజేశారు.ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ,క్రీడలు విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి పునాది.పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలలోనూ ముందుకు రావాలి.గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పోటీల నిర్వహణలో మౌలిక వసతులు కల్పించి సహకరించినందుకు పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినికి ఆయన ప్రత్యేకంగా అభినందించి ఘనసత్కారం చేశారు.క్రీడా రంగానికి సామాజిక బాధ్యతతో ముందుకు రావడం సమాజానికి ఆదర్శనీయమన్నారు. క్రీడలు కేవలం ఆటపాటలు కాదు,అవి ఓర్పు,క్రమశిక్షణ,జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ మేటి కావడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది.ప్రతి ఆటలో గెలుపు,ఓటమి సహజమే కానీ క్రీడాస్ఫూర్తి మాత్రం జీవితానికి పాఠమవుతుంది.ఈ కార్యక్రమంలో ఇండియన్ హైట్స్ డైరెక్టర్స్.. మహేష్, విశ్వేశ్వర్, జగదీశ్వర్,(ఎస్ జి ఎఫ్) షాద్‌నగర్ జోన్ సెక్రటరీ వి.బాలయ్య,మాజీ జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, లక్ష్మణ్, సంగీత, సుజాత, శ్రీలత,చంద్రశేఖర్, రవికుమార్, నర్మద, రాధిక,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేది బతుకమ్మ

**స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**బతుకమ్మ సంబరాలకు తరలివచ్చిన విద్యార్థినిలు - విజేతలకు నగదు ప్రోత్సహకం అందజేసిన ఎమ్మెల్యే**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ సంస్కృతిని ఘనంగా చాటి చెప్పేదే బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక బుగ్గా రెడ్డి గార్డెన్ లో యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు.ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థినులు ఏర్పాటు చేసి తీసుకొచ్చిన బతుకమ్మలను ఎమ్మెల్యే తిలకించి వారిని అభినందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... అంగరంగ వైభవంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలలో చిన్న పెద్ద అందరూ కలిసి మెలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పండుగలు మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని అందులో ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ సంబరాలు, ప్రకృతికి, జీవనానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతాయన్నారు.?బతుకమ్మ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన అన్నారు.ఇది సామాజిక ఐక్యతను,ప్రకృతి పట్ల గౌరవాన్ని పెంచుతుందన్నారు.ఈ సంబరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను సజీవంగా ఉంచుతున్నాయన్నారు.బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల జీవితంలో ఒక భాగం అనడంలో సందేహం లేదన్నారు.?ఈసారి బతుకమ్మ వేడుకల్లో యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషమని,ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఇంత పెద్ద మొత్తంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు.


**బతుకమ్మలకు బహుమతులు ప్రధానం**


ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గెలుపొందగా,రెండో బహుమతి విజేత జూనియర్ కాలేజ్, మూడో బహుమతి విజ్ఞాన్ డిగ్రీ కాలేజ్, నాలుగో బహుమతి బీ ఎ ఎం కళాశాలలు గెలుపొందాయి. గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బహుమతులతో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,వర్షా,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నరేందర్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అందే శ్రీకాంత్,సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ఓసిలు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**(3,40,000)మూడు లక్షల నలభై వేయిల ఎల్.ఓ.సి,లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..**

**కొందుర్గు మండల బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందచేత..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందర్గు మండలం వెంకిర్యాల్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి మరియు టేకులపల్లి గ్రామానికి చెందిన డి.జ్యోతిలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారుకు కొందుర్గు మండల స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అదేవిదంగా దేవరకద్ర నియోజకవర్గం లోని మదనాపూర్ మండలానికి చెందిన ఏ. కురుమన్న కి 2,00,000,మరియు చిన్న చింతకుంట మండలానికి చెందిన కే. రాముల నాయక్ కి 1,10,000 ఎల్.ఓ.సి లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పిఎసిఎస్ వై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,మహదేవ్ పూర్ మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి,రామచేంద్రయ్య,జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు,ఉమెంతలా మాజీ సర్పంచ్ నర్సిమ, పార్వతపూర్ వెంకటేష్,గంగనగూడ మాజీ సర్పంచ్ శేఖర్,మాజీ యంపిటిసి మనయ్య,నాయకులు లింగం గౌడ్,అలీమ్ భాయ్,నాగిళ్ళ వెంకట్ ఖాలం,రవీందర్ గౌడ్,చెన్నారెడ్డి,డప్పు శ్రీనివాస్,నర్సిములు గౌడ్, నర్సిములు,కృష్ణయ్య,మల్ రెడ్డి, హరీష్ రెడ్డి,రవి గౌడ్,యాదయ్య, వేణు యాదవ్,సందీప్,రాజు,శ్రీకాంత్ రెడ్డి,గణేష్,రవి, క్రిష్ణ,రామ్ రెడ్డి,శివకుమార్, చెంద్రయ్య, ప్రవీణ్,శ్రీశైలం,నగేష్ రాజు,పెర్మల్ రెడ్డి,డోరేటి రాజు,కిష్టయ్య,గుట్ట యాదగిరి,సత్తి,ఉప్పరి సత్తయ్య,ఆవుల శ్రీకాంత్ లతీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కావాలనే దుష్ప్రచారం : రాజగోపాల్‌రెడ్డి



హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
కొందరు కావాలనే పని కట్టుకుని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, ఒకవేళ ఏ నిర్ణయమైనా తీసుకుంటే వెంటనే చెప్పే ధైర్యం తనకు ఉందని చెప్పారు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని, కొందరు కావాలనే తన ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొనడానికి ఏపీలోని గుంటూరు వెళ్లిన ఆయన, శుక్రవారం ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇక్కడికి బయలుదేరినప్పటి నుంచి రాజకీయంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేను నిన్ననే మీడియా ముందు క్లారిటీ ఇచ్చాను. కొంతమంది కావాలని నా ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని ఎవరూ నమ్మొద్దు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేపడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని, ఇరు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు.

.............................................................................

# వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

## చికిత్స పొందుతూ మృతి

హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**: క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూరగాయల కత్తితో దాడి చేసి చంపేసింది. బతకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

.............................................................................

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



సూర్యాపేట, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. అయితే వీరికి రేవంత్ సర్కార్ గత ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గణపతి రుద్ర హెూమాలు





**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి,సెప్టెంబర్,19**
నాగోల్ డివిజన్ పరిధిలో రాక్ టౌన్ కాలనీలోని గోటేటి కళ్యాణ వేదిక లో గణపతి రుద్రహెూమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆచంట వెంకట సత్య ప్రభాకర్,భాస్కరి షష్టిపూర్తి సందర్భంగా ఈ హెూమాలను వేద పండితులచే నిర్వహించారు. ఈ హెూమంలో వారి కుమారుడు అచంట సాయి వరుణ్ పాల్గొన్నారు.అలాగే బంధుమిత్రుల సమక్షంలో జరిగిన హెూమం లో వేదపండితులు అందరిని ఆశీర్వాదించారు.

## యూరియ కూపన్ల పంపిణీలో తోపులాట

ఖమ్మం **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**యూరియా కష్టాలు తప్పడం లేదు. రైతులు బారులు తీరి కొట్టుకునేంత స్థితికి వస్తున్నారు. తాజాగా జిల్లా కారేపల్లిలో యూరియా కోసం వేలసంఖ్యలో రైతులు బారులు తీరారు. ఐదు రోజులుగా యూరియా సరఫరా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. లారీ లోడు యూరియా వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా రైతులకు అధికారులు కూపన్లు ఇచ్చే పక్రియ చేపట్టారు. దీంతో కారేపల్లి మండలంలోని 41 పంచాయతీల నుంచి 3వేలకు పైగా రైతులు కూపన్ల కోసం క్యూలైన్లలో నిలుచున్నారు. ఈ క్రమంలో పలుమార్లు తోపులాట చోటుచేసుకుంది. రైతులకు సర్దిచెప్పేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు.

# ఎవరు అడ్డం పడినా మంచి నిర్ణయాలను ఆపేది లేదు

**మెడికల్ కాలేజీలపై పీపీపీ నిర్ణయాన్ని సమర్థించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేసే నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇది ప్రైవేటీకరణ కాదని, బెదిరింపులకు భయపడి మంచి నిర్ణయాలను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
పీపీపీ విధానం వల్ల ఎవరికీ నష్టం జరగదని సీఎం భరోసా ఇచ్చారు. "హైవేలను పీపీపీ పద్ధతిలో నిర్మించారు. అంతమాత్రాన ఆ రోడ్లు ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేసినట్టా? ఆస్తి ప్రభుత్వానిదే. గడువు ముగిశాక ప్రభుత్వానికే అప్పగిస్తారు. అదేవిధంగా మెడికల్ కాలేజీల యాజమాన్యం కూడా ప్రభుత్వానిదే" అని ఆయన వివరించారు. ఈ విధానం ద్వారా నాణ్యత పెరిగి, పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందుతాయని చంద్రబాబు పేర్కొన్నారు.



అంతకుముందు, రాష్ట్రంలో జలవనరుల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం కూటమి ప్రభుత్వం రూ. 60 వేల కోట్లు ఖర్చు చేయనుందని ప్రకటించారు. సమర్థవంతమైన నీటి యాజమాన్యంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.
గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల పోలవరం ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు విమర్శించారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను రూ. 1000 కోట్లతో పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాము 72 శాతం పనులు పూర్తి చేస్తే, ఐదేళ్లలో కేవలం 3.84 శాతం పనులు మాత్రమే జరిగాయని ఆరోపించారు.
ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని పెండింగ్ ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని సీఎం చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల కోసం రూ. 2097 కోట్లు, రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ. 7803 కోట్లు కేటాయించి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ద్వారా కుప్పానికి నీరందించడం తన జన్మను సార్థకం చేసిందన్నారు.
గత ఐదేళ్లలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఎత్తిపోతల పథకాలను ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానంపై కూడా సీఎం ప్రస్తావించారు. గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలిస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇదేం రాక్షసత్వం... మా వాళ్లను ఎందుకు అడ్డుకుంటున్నారు?: జగన్

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు**

**నిరసనకారులపై లాఠీఛార్జ్, అరెస్టులను ఖండించిన జగన్**



అమరావతి **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళనలను అణచివేస్తున్నారని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ పార్టీ నాయకులు, విద్యార్థులపై లాఠీఛార్జులు, అరెస్టులు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరపున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైసీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్ లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరపున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరపున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం?మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణకోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోపాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉద్ధృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

## 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు :కేటీఆర్



హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,** వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లీంలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు స్వల్ప గాయం

హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,** యంగగ్ -టైగర్ ఎన్టిఆర్ గాయపడ్డారు. హైదరాబాద్‌లో ఓ యాడ్ షూటింగ్‌లో ఆయన కాలికి గాయమైంది. వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అయితే ఆది చిన్న గాయమే అని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఎన్టిఆర్‌కు గాయమైందని తెలియగానే ఆయన త్వరగా కోలుకోవాలని అభిమనులు సోషల్‌మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టిఆర్ ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే -టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

## నేటి నుంచి యధాతథంగా ఆరోగ్య సేవలు అందుబాటులోకి

హైదరాబాద్, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
రాష్ట్ర ప్రభుత్వంతో నెట్‌వర్క్ ఆసుపత్రి అసోసియేషన్ ప్రతినిధుల చర్చలు సఫలీకృతమయ్యాయి. శనివారం నుంచి యథాతథంగా ఆరోగ్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుప్రతులు సమ్మె విరమించాయి. మంత్రి దామోదర్‌ని నెట్‌వర్క్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం రాత్రి కలిశారు. బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహతో వారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. చర్చల అనంతరం సంతృప్తి చెందిన వారు శుక్రవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలు యధావిధిగా కొనసాగిస్తామని హామీ నిచ్చారు. పేదలకు వైద్య సేవలందించడంలో ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రులు సహకరిస్తున్నాయి. ఈ సందర్భంగా4 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రతినిధులను మంత్రి దామోదర రాజనర్సింహా అభినందించారు. ఈ చర్చల్లో భాగంగా ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహా వారికి భరోసా నిచ్చారు. దీంతో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగింపుకు నెట్‌వర్క్ ఆసుపత్రులు తమ సుముఖతను వ్యక్తపర్చాయి. చర్చలు ఫలప్రదంగా ముగియడంతో పేదలకు అందాల్సిన ఆరోగ్యశ్రీ సేవలు శనివారం నుంచి అందుబాటులోకి రానున్నాయి.

# దేశంలో నీటియాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి



న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,** వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒంద్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ


## ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం



ముంబై, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**: టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్**



అమరావతి, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,:** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంతో పాటు టీటీడీలోని అన్ని విభాగాల సమన్వయం కోసం చివరి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించామని తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు అందించాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. ఈనెల 28న సాయంత్రం 6:30 గంటలకు శ్రీవారి గరుడసేవ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ధ్వజారోహణం రోజున సీఎం చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని టీటీడీ ఈవో పేర్కొన్నారు. రూ 5.5 కోట్లతో విద్యుత్ దీపాలంకరణలు, ఇంజనీరింగ్ పనులు చేశామని, దాతలు సహకారంతో రూ 3.5 కోట్లతో పుష్పాలంకరణలు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనుల కోసం అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు, గదులు రద్దు చేశామని.. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులకు 1.16 లక్షల రూపాయల ప్రత్యేక దర్శన టిక్కెట్లను భక్తులకు విక్రయించామని తెలిపారు. 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ పెట్టామన్నారు. 36 ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశామన్నారు. 20 హెల్ప్ డెక్స్‌లు, ఐదు భాషల్లో భక్తులకు సమాచార వ్యవస్థను కల్పించామని చెప్పారు. గరుడ సేవ రోజున మాడవీధుల్లో రెండు లక్షల మందికి అన్నప్రసాదాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక టీమ్‌గా ఉదయం నుంచి భక్తులకు అన్నప్రసాదాలు, బిస్కెట్లు, పాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం భక్తులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. తిరుమలలో నాలుగు వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉందన్నారు. తిరుపతిలో ఐదు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని.. పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు ఉంటాయన్నారు. 28 రాష్ట్రాల నుంచి 290 కళాబృందాలతో బ్రహ్మోత్సవాల్లో కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు జాతీయ స్థాయిలో ఔట్‌లుక్ తీసుకొచ్చే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల కళాబృందాలకు అవకాశం కల్పించామన్నారు. గ్యాలరీల ద్వారా 2 లక్షల మంది భక్తులు గరుడ వాహన సేవను దర్శించుకుంటారన్నారు. తిరుమల నంబి, వసంత మండపం, మేదరమెట్ట, వరాహస్వామి కార్నర్‌లలో... ప్రతి కార్నర్‌లో గరుడ వాహనాన్ని 45 నిమిషాలు నిలబెడతామన్నారు. గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ప్రాంతాల్లో వేచి ఉన్న భక్తుల్లో సుమారు 40 వేల మందికి మాడవీధి మూలల్లో వాహనదర్శనం కల్పిస్తామన్నారు. ఫేక్ వార్తలు, ప్రచారాలు చేసేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా సోషల్ మీడియా వినియోగం పెంచామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీటీ, విజిలెన్స్, పోలీస్ సంయుక్తంగా స్పెషల్ సోషల్ మీడియా టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫేక్ న్యూస్‌లపై సోషల్ మీడియా టీమ్ స్పెషల్ ఫోకస్ పెడుతుందన్నారు. భక్తుల మనోభావాల దెబ్బతీసేలా టీటీడీపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా తీసుకుంటామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ హెచ్చరికలు జారీ చేశారు.

# మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు




న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**
పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

.......................................

# మరో వివాదానికి తెరలేపిన సామ్ పిట్రోడా

న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**



ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా మరో కొత్త వివాదానికి తెరలేపారు. ఇటీవల దాయాది దేశంలో పర్యటించిన ఆయన.. పాకిస్థాన్ పర్యటనలో తనకు సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. పాకిస్థాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సానుకూల వైఖరి కనబరుస్తుందని బీజేపీ విమర్శించింది. తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిట్రోడా.. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో పర్యటించినప్పుడు తన వ్యక్తిగత అనుభవాలను గురించి ఆయన పంచుకున్నారు. 'నేను పాకిస్థాన్‌కు వెళ్లాను. కచ్చితంగా ఈ విషయం మీకు చెప్పాలి. అక్కడ నేను సొంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతి చెందాను. నేను బంగ్లాదేశ్‌కు వెళ్లాను. నేపాల్‌కు వెళ్లాను. అక్కడ కూడా ఇంట్లో ఉన్న అనుభూతే కలిగింది' అని వ్యాఖ్యానించారు. భారత ప్రజల జీన్స్, ఆయా దేశాల ప్రజల జీన్స్ ఒకటేనని, ఈ అన్ని దేశాల మధ్య దగ్గరి సంబంధాల కోసం సాంస్కృతిక సారూప్యతలు కూడా ఉన్నాయని సామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఉగ్రవాదం, హింస లాంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అంగీకరించారు. అయితే పాకిస్థాన్‌ను పొగుడుతూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని కాంగ్రెస్ మొదటి నుంచి పాకిస్థాన్‌పట్ల సానుకూల వైఖరే కనబరుస్తోందని విమర్శించింది.

# చిక్కుల్లో రాహుల్‌గాంధీ


## ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**



ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# నెగెటివ్ ఎనర్జీని వదిలించుకోవాలి!



తిరుమల **సెప్టెంబర్19 ప్రజావినికిడి,**:మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెల్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తు న్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చెమటోడ్చి నెగ్గిన భారత్



అబుధాబి: ఆసియాకప్ గ్రూప్ దశను టీమిండియా అజేయంగా ముగించింది. అయితే శుక్రవారం జరిగిన నామమాత్రపు పోరులో పసికూన ఒమన్.. భారత్‌ను వణికించింది. పాక్‌పై 67, యూఏఈపై 130 పరుగులకే కుప్పకూలిన ఈ జట్టు వరల్డ్ చాంపియన్ భారత్‌పై మాత్రం అటు బౌలింగ్‌లో.. ఇటు బ్యాటింగ్‌లోనూ బెంబేలెత్తించడం విశేషం. కాగా, ఆరంభంలో కాస్త నిదానంగా ఆడడంతో భారీ స్కోరు ఛేదనలో ఆ జట్టు వెనుకబడింది. దీంతో చివరకు భారత్ 21 పరుగుల తేడాతో గట్టెక్కింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. సంజూ శాంసన్ (45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 56), అభిషేక్ (15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), తిలక్ (18 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 29) రాణించారు. ఫైజల్, కలీం, జితేన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఒమన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 167 పరుగులు చేసి ఓడింది. ఆమిర్ కలీం (46 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 64), హమ్మద్ మీర్జా (33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 51) చెలరేగారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సంజూ శాంసన్ నిలిచాడు.

ఆకట్టుకున్న కలీం, మీర్జా: భారీ ఛేదనలో ఒమన్ బ్యాటర్లు గట్టిగానే పోరాడారు. దీంతో భారత బౌలర్లు పవర్‌ప్లేలో ఒక్క వికెట్ కూడా తీయలేదు. బంతికో పరుగు చొప్పున సాధించిన జతిందర్ (32)ను తొమ్మిదో ఓవర్‌లో కుల్దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత వికెట్ల పతనం సాగుతుందనుకున్నా.. 43 ఏళ్ల ఓపెనర్ ఆమిర్ కలీంకు హమ్మద్ మీర్జా జత కలవడంతో ఎదురుదాడి ఆరంభమైంది. 13వ ఓవర్ నుంచి లక్ష్యం వైపు వేగంగా సాగారు. అటు కలీం 38 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కుల్దీప్ ఓవర్‌లో మీర్జా రెండు సిక్సర్లతో జోరు చూపాడు. 18 బంతుల్లో 48 రన్స్ అవసరమవగా.. చేతిలో 9 వికెట్లు ఉండడంతో ఒమన్ సంచలనం చేస్తుందా? అనిపించింది. కానీ 18వ ఓవర్‌లో కలీమ్‌ను హర్షిత్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు 93 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ వెంటనే 30 బంతుల్లో అర్ధసెంచరీ చేసిన మీర్జా సైతం వెనుదిరగడంతో ఒమన్‌కు ఓటమి ఖరారైంది. శాంసన్ నిలకడగా..: బ్యాటర్లకు తగిన ప్రాక్టీస్ కోసం టాస్ గెలవగానే భారత్ బ్యాటింగ్‌ను ఎంచుకుంది. దీంతో ఒమన్‌పై సులువుగా 200 స్కోరు సాధిస్తారని అంతా భావించారు. కానీ









అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఆ జట్టు బౌలర్లు ఏకంగా 8 వికెట్లు పడగొట్టారు. స్లో పిచ్ కావడంతో బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడలేకపోయారు. కానీ ఓపెనర్ అభిషేక్ మాత్రం సహజశైలిలో చెలరేగాడు. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన శాంసన్ నిలకడగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 66 పరుగులు జోడించింది. అయితే కెప్టెన్ సూర్యకుమార్ మాత్రం సహచరులనందరినీ ముందుగా పంపి తను పదకొండో నెంబర్‌గా డగౌట్‌కే పరిమితమయ్యాడు. ఇక రెండో ఓవర్‌లోనే ఓపెనర్ గిల్ (5)ను పేసర్ ఫైజల్ కళ్లుచెదిరే బంతితో బౌల్డ్ చేసి షాకిచ్చాడు. అభిషేక్ ధాటికి పవర్‌ప్లేలో జట్టు 60/1 స్కోరుతో నిలిచింది. ఏడో ఓవర్‌లో శాంసన్ 6,4తో 12 రన్స్ సాధించగా.. తర్వాతి ఓవర్‌లోనే అభిషేక్, హార్దిక్ (1) వెనుదిరిగారు. అనంతరం ఉన్న కాసేపు అక్షర్ (26) వేగంగా ఆడాలని ప్రయత్నించి శాంసన్‌తో నాలుగో వికెట్‌కు 45 పరుగులు జోడించాడు. దూబే (5) విఫలం కాగా.. తిలక్ వచ్చీ రాగానే భారీ షాట్లకు వెళ్లి 16వ ఓవర్‌లో 6,4తో స్కోరులో కదలిక తెచ్చాడు. అటు శాంసన్ ఓ ఫోర్‌తో 41 బంతుల్లో తన కెరీర్‌లో నెమ్మదైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కానీ ఈ ఇద్దరూ వరుస ఓవర్లలో అవుట్ కావడంతో చివరి మూడు ఓవర్లలో జట్టు 21 రన్స్ మాత్రమే సాధించింది.



# వరల్డ్ రికార్డ్ సాధించిన నబీ

ఆఫ్ఘానిస్థాన్ సీనియర్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ శ్రీలంకతో మ్యాచ్‌లో వరల్డ్ రికార్డ్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ ఓడిపోయినప్పటికీ, నబీ తన తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. బౌండరీలతో ప్రత్యర్థి శ్రీలంక బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. నబీ ఈ మ్యాచ్‌లో 22 బంతుల్లోనే 60 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో తన పేరును పలు రికార్డుల్లో నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ బ్యాటింగ్‌లో నబీ ఇన్నింగ్సే హైలైట్. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నబీ 272.73 స్ట్రైక్ రేట్‌తో విశ్వరూపం ప్రదర్శించాడు. అతడు తమ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ దునిత్ వెలలాగే బౌలింగ్‌లో వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి అందరి దృష్టిని ఆశ్చర్యానికి గురి చేశాడు. తొలి మూడు బంతులను స్టాండ్స్‌లోకి పంపాడు. నాలుగో బంతి నో బాక్ కాగా, తర్వాత రెండు బంతుల్లోనూ రెండు సిక్స్‌లతో అలరించాడు. ఆఖరి బంతికి రనౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో 20వ ఓవర్లో అఫ్గాన్‌కు ఏకంగా 32 పరుగులు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో నబీ ఆఖరి ఓవర్లో హాఫ్ సెంచరీ మార్క్‌కు చేరుకున్నాడు. అతడు 20 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌తో ఆసియా కప్ చరిత్రలోనే (%u%20 ఫార్మాట్) అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన అతిపెద్ద వయస్కుడిగా అరుదైన ఘనత సాధించాడు. ప్రస్తుతం నబీ వయస్సు 40 సంవత్సరాల 260 రోజులు. కాగా, 40ఏళ్లు దాటినా నబీ ఇంకా ఇంటర్నేషన్ టీ20ల్లో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 40ఏళ్ల తర్వాత హాఫ్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గాను నబీ రికార్డు సాధించాడు. ఈ లిస్ట్‌లో టాప్ ప్లేస్‌లో విండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ ఉన్నాడు. అతడు 2021లో గ్రోస్ ఐలెట్ వేదికగా ఆస్ట్రేలియాపై 67 పరుగులు బాదాడు. ఆ రోజుకు గేల్ వయసు 41 సంవత్సరాల 294 రోజులు. అలాగే అఫ్గానిస్థాన్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 అంతర్జాతీయ అర్ధ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగానూ మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓవర్జాయ్‌తో సమంగా నిలిచాడు. ఈ ఇద్దరూ 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు.

# తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య

టీమ్‌ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్‌లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్‌తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. డివోర్స్ తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడా అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్‌కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్‌షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్- జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్‌లోనూ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్‌కతాతో మ్యాచ్‌లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభ మయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్‌తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతు న్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.





## ఆసియా స్కేటింగ్‌లో ఆర్ణవ్‌కు కాంస్యం


ఆసియా ఓపెన్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిపలో హైదరాబాద్ క్రీడాకారుడు పి.ఆర్ణవ్ రెడ్డి కాంస్యం నెగ్గాడు. డెహ్రాడూన్‌లోని హిమాద్రి ఐస్ రింక్‌లో జరిగిన ఈ పోటీల్లోని 333 మీటర్ల రేసులో ఆర్ణవ్ తృతీయ స్థానంలో నిలిచాడు. కోచ్‌లు ఖదీర్, సయ్యద్ ఎహ్‌సాన్ అహ్మద్ వద్ద ఆర్ణవ్ శిక్షణ తీసుకున్నాడు.





# బోల్ట్ సరసన లైల్స్

## నాలుగోసారి 200 మీ. టైటిల్ కైవసం



టోక్యో: అమెరికా స్టార్ నోవా లైల్స్ జమైకా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ రికార్డును సమం చేశాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సులో లైల్స్ వరుసగా నాలుగోసారి 200 మీటర్ల స్ప్రింట్ టైటిల్ కొల్లగొట్టాడు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో తలపడిన ఎనిమిదిమంది రన్నర్లు బరిలో దిగడంతో శుక్రవారంనాటి ప్రపంచ అథ్లెటిక్స్ 200 మీ. ఫైనల్ హోరాహోరీగా సాగింది. కానీ అందర్నీ వెనక్కునెట్టిన నోవా 19.52 సె. టైమింగ్‌తో స్వర్ణం గెలిచాడు. దాంతో గతంలో ఈ ఫీట్ సాధించిన జమైకా గ్రేట్ బోల్ట్ సరసన లైల్స్ చేరాడు. అమెరికాకే చెందిన కెన్నీ బెడ్నరెక్ (19.58 సె.), రజతం, జమైకా రన్నర్ కెన్నీ లెవెల్ (19.64సె.) కాంస్యం చేజిక్కించుకున్నారు. ఒలింపిక్ చాంపియన్ లెట్సీ టెబెగో నాలుగో స్థానంలో నిలిచాడు.

# యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

## విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన్ అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహిన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహిన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్‌కు





చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

